

నిమ్స్‌లో సేవల గురించి అడిగి తెలుసుకుంటున్న తమిళనాడు హెల్త్ సెక్రటరీ సుప్రియ సాహు

నిమ్స్‌ను సందర్శించిన తమిళనాడు హెల్త్ సెక్రటరీ

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): నిమ్స్‌ను తమిళనాడు హెల్త్ సెక్రటరీ సుప్రియ సాహు శుక్రవారం సందర్శించారు. ఆస్పత్రిలోని పలు విభాగాలను సందర్శించి ఇక్కడ అందుతున్న సేవలను డైరెక్టర్ నగరి బీరప్పను అడిగి తెలుసుకున్నారు. డయాలసిస్ విభాగంలో టెలి డయాలసిస్ విధానం ద్వారా దూర ప్రాంత గ్రామీణ కిడ్నీ రోగులకు డాక్టర్ల పర్యవేక్షణాలో అందుతున్న సేవల గురించి డాక్టర్ గంగాధర్ వివరించారు. తరువాత వెల్‌నెస్ సెంటర్‌లో సివిల్ సర్వెంట్స్‌కు అందిస్తున్న సేవల గురించి బీరప్ప తెలిపారు. తర్వాత తదుపరి డీఎస్ఏ ల్యాబ్‌ను సందర్శించి అన్ని వర్గాల వారికీ అందుతున్న సేవలకు సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ నుంచి ఆర్.వి. కర్ణన్, ప్రొఫెసర్ రామ్ మూర్తి, ప్రొఫెసర్ స్వర్ణలత, సీనియర్ వైద్యులు పాల్గొన్నారు.



ఉచిత వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ఎర్రగడ్డ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ఎర్రగడ్డ నీలిమ ఆస్పత్రిలో శుక్రవారం గర్భిణులకు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. అధిక సంఖ్యలో గర్భిణీలు హాజరై వైద్య సేవలు పొందారు. ఈ సందర్భంగా నీలిమ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ నీలిమ శ్రీనివాస్ మాట్లాడుతూ నొప్పులు లేని ప్రసవం సదుపాయాన్ని అందించడానికి 24 గంటలు తమ డాక్టర్లు అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రతినెల 9వ తేదీన నీలిమ 9 పేరుతో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రసవానికి ముందు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, శరీరంలో బిడ్డ ఎదుగుదలకు ఎటువంటి ఆహారం తీసుకోవాలి అనే విషయాలను వైద్యులు గర్భిణీలకు వివరించారు. కార్యక్రమంలో ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్, అశోక్, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అమ్మ పేరున ఒక మొక్కను నాటుదాం

● చీఫ్ ఇంజనీర్ రఘు



పీసీబీ ప్రధాన కార్యాలయంలో మొక్కను నాటుతున్న చీఫ్ ఇంజనీర్ రఘు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం పిలుపు మేరకు తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ) ఆధ్వర్యంలో "అమ్మ పేరున ఒక మొక్క నాటుదాం (ఏక్ పెడ్ మా కే నామ్)" కార్యక్రమాన్ని ప్రారంభించారు. పర్యావరణ సుస్థిరతను పెంపొందించడంతో పాటు మాతృత్వ స్ఫూర్తిని గౌరవించే ఉద్దేశంతో సనత్‌నగర్‌లోని ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామని పీసీబీ చీఫ్ ఇంజనీర్ బి.రఘు తెలిపారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడుతూ.. వాతావరణ కాలుష్యం, వాతావరణ మార్పులు, జీవ వైవిధ్యాన్ని పెంపొందించడంలో చెట్ల ప్రాముఖ్యత ఎంతో ఉందన్నారు. కార్యక్రమంలో టీజీపీసీబీ అధికారులు సత్యనారాయణ, ప్రసన్నకుమార్, ప్రసాద్, సోమేశ్వర్ తదితరులు పాల్గొని ప్రధాన కార్యాలయంలో పనిచేసే సిబ్బందికి మొక్కలను పంపిణీ చేశారు.

గ్రామోద్యోగ్ వికాస్ యోజన పథకానికి దరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): గ్రామోద్యోగ్ వికాస్ యోజన (జీవీవై) పథకం కింద శిక్షణ, సాధనాల కోసం అర్హత కలిగిన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 సంవత్సరానికి గాను జీవీవై స్కీమ్ కింద అగర్‌బత్తి తయారీ, పేపర్‌ప్లేట్ల తయారీ, పేపర్ మార్పిడి, మనీ ఆయిల్ తయారీ, టర్న్‌వుడ్, ప్లంబర్, ఎలక్ట్రీషియన్, మొబైల్ రిపేరింగ్, కుట్టు యంత్రాలు, లెదర్/పాదరక్షలు, చేతివృత్తుల వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తునట్లు తెలిపారు. ఆగస్టు 20-2024 వరకు http://www.kvic.gov.in ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

పూజకు వచ్చిన భక్తురాలు మృతి

బోరబండ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ఆలయానికి పూజకు వచ్చిన ఓ భక్తురాలు గుండె పోటుతో మృతి చెందిన సంఘటన బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... శ్రీకాకుళం నుంచి నగరానికి వచ్చి బోరబండ బంజారనగర్ నివాసం ఉంటున్న కూతురు వద్దకు చిలకలగూడ లక్ష్మి(48) వచ్చింది. రోజులాగే శుక్రవారం ఉదయం శివాలయంలో ప్రదక్షణలు చేస్తూ సొమ్మసిల్లి పడిపోయింది. గమనించిన భక్తులు, గుడి పంతులు అరుణ్ 108కి ఫోన్ చేశారు. 108 అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో చనిపోయిందని తెలిపారు. పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించి మృతదేహాన్ని గాంధీ ఆస్పత్రికి తరలించారు.

సెల్‌ఫోన్ దొంగల అరెస్టు

బోరబండ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): చిల్లర దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను బోరబండ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. సైట్-3కి చెందిన సంతి తమ్మప్ప(26)ఎస్పీఆర్‌హిల్స్ కమలానగర్‌కు చెందిన నెదురుమల్లి సాయికుమార్(27) వీరు ఇద్దరు మద్యం మత్తులో దొగతనాలు చేస్తున్నారు. ఈ నెల 5న ఆరోగ్యనగర్ క్రాస్ రోడ్డు వద్ద ద్విచక్ర వాహనంపై వస్తున్న ఓ వ్యక్తిని అడ్డుకోని అతని వద్ద నుంచి సెల్‌ఫోన్ లాక్కొని పారిపోయారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు సీసీ కెమెరాల ఫుటేజీల ఆధారంగా దొంగలను గుర్తించి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

పోలీసులమంటూ పాన్‌షాప్‌పై దాడి

బంజారాహిల్స్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): పోలీసులమంటూ పాన్‌షాప్‌పై దాడిచేసి డబ్బులు డిమాండ్ చేసిన ఇద్దరిపై పోలీసులు కేసు నమోదు చేశారు. యూసుఫ్‌గూడ కృష్ణానగర్‌కు చెందిన ఎం. శ్రీకాంత్ అన్నపూర్ణ స్టూడియో వద్ద పాన్‌షాప్ నిర్వహిస్తున్నాడు. ఈ నెల 8న సాయంత్రం శ్రీకాంత్ షాప్‌లో లేని సమయంలో ఇద్దరు వ్యక్తులు వచ్చి టాస్క్‌ఫోర్స్ పోలీసులమని చెప్పి సోదాలు చేయడం మొదలు పెట్టారు. విషయం తెలుసుకున్న శ్రీకాంత్ అక్కడకు చేరుకున్నాడు. అందులో ఓ వ్యక్తిని ప్రశ్నించగా తాము టాస్క్‌ఫోర్స్ పోలీసుమని గుట్కాలు అమ్ముతున్నట్టు ఫిర్యాదులు అందగా సోదాలు చేస్తున్నట్టు చెప్పాడు. పక్కనే ఉన్న కిరాణా షాప్‌లో కూడా గుట్కాలు దొరికాయని ఐదు వేలు ఫైన్ కేసు నమోదు చేసినట్టు చెప్పాడు. కేసు నమోదు కాకుండా ఉండాలంటే సార్‌ను కలవాలని మరో వ్యక్తిని చూపించాడు. శ్రీకాంత్ అతని దగ్గరకు వెళ్లగా ఐదు వేలు ఇస్తే వదిలేస్తానని చెప్పాడు. శ్రీకాంత్ వారి ఐడెంటీ కార్డులు చూపించాలని కోరాడు. వారు చూపించిన కార్డులపై అనుమానం వచ్చింది. దీంతో సోదరుడితో కలిసి వారిద్దరిని పట్టుకొని బంజారాహిల్స్ పోలీసులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లాకర్‌లో నగలు మాయం

బంజారాహిల్స్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): లాకర్‌లో ఉన్న నగలు మాయం అయ్యాయి. బంజారాహిల్స్ సయ్యద్ నగర్‌కు చెందిన సింగీతం భిక్షపతి లాకర్‌లో 2.5 గ్రాముల బంగారు మంగళసూత్రం, రెండు గ్రాముల బంగారు చెవిదిద్దులు ఉంచాడు. కొద్ది రోజులకు డబ్బు అవసరమయి బంగారం బ్యాంకులో తనఖా పెట్టేందుకు లాకర్ తెరవగా నగలు కనిపించలేదు. అతను ఈ నెల 9న బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భక్తి శ్రద్ధలతో నాగుల పంచమి

(జోన్ బృందం, ఆంధ్రజ్యోతి)
నాగదేవత ఆలయాల్లో నాగుల పంచమి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే మహిళలు ఆలయాలకు అధిక సంఖ్యలో హాజరయ్యారు. పుట్టలో పాలు పోసి నాగమ్మతల్లి విగ్రహానికి పంచామృతాలతో అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు చేశారు.



బేగంపేటలో నాగ దేవత ఆలయంలో జరిగిన పూజల్లో కార్పొరేటర్ మహేశ్వరి



శుక్రవారం నాగుల పంచమి సందర్భంగా వెంగళరావునగర్‌లో నాగుల పుట్ట వద్ద పూజలు చేస్తున్న మహిళలు

మోడల్ ఐక్యరాజ్యసమితిలో గళమెత్తిన విద్యార్థులు

బంజారాహిల్స్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ప్రపంచంలోని దేశాలు, ప్రస్తుత సమస్యలు, భవిష్యత్‌లో ఎదురయ్యే సవాళ్లను విద్యార్థులు ఆయా దేశాల ప్రతినిధులుగా వ్యవహరిస్తూ గళమెత్తారు. మాదాపూర్‌లోని మెరీడియన్ హైస్కూల్ ఇందుకు వేదిక అయింది. శుక్రవారం పాఠశాలలో మోడల్ యునైటెడ్ నేషన్ (ఐక్యరాజ్య సమితి నమూనా) సమావేశాలను ప్రారంభించారు. నగరంలోని వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 425 మంది విద్యార్థులు ఈ సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ దేశాల ప్రతినిధులుగా వ్యవహరిస్తూ ఆయా దేశాల్లోని సమస్యలను, సవాళ్లను ప్రస్తావించారు. మోడల్ ఐక్యరాజ్యసమితి 9వ ఎడిషన్ సందర్భంగా 9 కమిటీలను ఏర్పాటు చేసినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ భవాని తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ, డ్రగ్స్, నేరాలు, యునైటెడ్ నేషన్స్ ఎకనామిక్ అండ్ సోషల్ కౌన్సిల్, ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల మండలి, హిస్టారికల్ కంటిన్యూస్ క్రైసిస్ కమిటీ, అంతర్జాతీయ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ, ఇంటర్నేషనల్ ప్రెస్ కార్ప్స్‌గా విద్యార్థులు విభాగాలను ఏర్పాటు చేసుకొని పలు అంశాలపై మాట్లాడారు. మూడు రోజుల పాటు ఈ మోడల్ యునైటెడ్ నేషన్స్ సమావేశాలు నిర్వహిస్తున్నామని పాఠశాల సీఈవో అమోఘ్ బుట్టా తెలిపారు. ఆఖరి రోజు తీర్మానాలను ప్రవేశపెడతారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉత్సాహంగా వారు ఆయా దేశాలపై చేసిన అధ్యయనాలను వెల్లడించారు.



తమ అభిప్రాయాలను చెబుతున్న విద్యార్థులు

డ్రగ్ డిస్కవరీ డెలివరీ డయాగ్నస్టిక్స్ సదస్సు ఓ మైలురాయి

● నైపర్ బీవోడి డా. సత్యనారాయణ చావా

బాలానగర్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): బాలానగర్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (నైపర్)లో ఏర్పాటు చేసిన డ్రగ్ డిస్కవరీ డెలివరీ డయాగ్నస్టిక్స్ 2024 (ఐసీడి 4-2024) కాన్ఫరెన్స్ పార్మా రంగంలో మైలురాయిగా నిలిచిపోతుందని నైపర్ హైదరాబాద్ బోర్డ్ ఆఫ్ గవర్నర్ డా.సత్యనారాయణ చావా అన్నారు. నైపర్ హైదరాబాద్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స్, మినిస్ట్రీ ఆఫ్ కెమికల్స్ అండ్ ఫర్టిలైజర్స్ సంయుక్త ఆధ్వర్యం లో నైపర్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన బల్క్ డ్రగ్స్ మేనుఫ్యాక్చర్స్ అసోసియేషన్ (బీడీఎంఏఐ) జాతీయ అధ్యక్షుడు ఆర్.కే.అగర్వాల్, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ యానిమల్ బయోటెక్నాలజీ ఎన్ఐఏబీ డైరెక్టర్ జి.తరుశర్మ, నైపర్ డైరెక్టర్ ప్రొ.శైలేంద్రసరాఫ్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కాన్ఫరెన్స్‌ను ప్రారంభించారు. అనంతరం సత్యనారాయణ మాట్లాడుతూ ఔషధ ఆవిష్కరణ ప్రక్రియ, వైద్య పరికరాలతో డ్రగ్ డెలివరీ పాత్ర గురించి చర్చించడానికి పరిశోధకులు, శాస్త్రవేత్తలు, పరిశ్రమల నిర్వాహకులు ఒకే వేదికపైకి రావడం పార్మా రంగానికి ఎంతో మేలు చేస్తుందన్నారు. ఎన్ఐఏబీ డైరెక్టర్ తరుశర్మ మాట్లాడుతూ పార్మా క్యాపిటల్ ఆఫ్ ఇండియాలో నైపర్ వ్యూహాత్మక స్థానాన్ని సభకు వివరించారు. నైపర్, ఎన్ఐఏబీ మధ్య జంతు నమూనాలతో సహకార పరిశోధనల సంభావ్యతను తెలియజేశారు. అనంతరం నైపర్ డైరెక్టర్ శైలేంద్ర సరాఫ్ నైపర్ సాధించిన విజయాలను సభకు వివరించారు. శనివారం రెండో రోజుతో సదస్సు ముగుస్తుందని చెప్పారు. అనంతరం దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 200 మంది విద్యార్థులు, అధ్యాపకులు తమ తాజా పరిశోధనలపై మౌఖిక, పోస్టర్ ప్రదర్శనలను డా.సత్యనారాయణ చావ తదితరులు తిలకించి సంతృప్తి వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో డీన్ ప్రొ.నండూరి శ్రీనివాస్, రిజిస్ట్రార్ డా.అమిత్‌అస్థాన, సదస్సు ఆర్గనైజింగ్ సెక్రటరీలు డా.పంకజ్‌కుమార్ సింగ్, డా.నీలేష్‌కుమార్ మెహ్రా పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

● మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

బంజారాహిల్స్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం ముగింపులో భాగంగా శుక్రవారం బంజారాహిల్స్ రోడ్డు నంబరు 12 మిథులానగర్‌లో ఆమె మొక్కలు నాటారు. నగర సుందరీకరణలో భాగంగా పచ్చదనంపై దృష్టి సారిస్తున్నట్టు తెలిపారు. కాలనీ, బస్తీ సంక్షేమ సమితికి చెందిన వారు తమ తమ ప్రాంతాల్లో మొక్కలను విరివిగా నాటాలని సూచించారు. జూబ్లీహిల్స్ డివిజన్ ఫిలింనగర్‌లో కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్ మొక్కలు నాటారు.

బస్తీల్లో పచ్చదనం వెల్లువిరియాలి

బోరబండ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): బస్తీల్లో మొక్కలు నాటాలని కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్ అన్నారు. శుక్రవారం స్వచ్ఛదనం-పచ్చదనంలో భాగంగా సైట్-3 వీకర్ సెక్షన్ బస్తీలల్లో అధికారులతో కలిసి పర్యటించి పాఠశాల్లో మొక్కలు నాటారు.



సైఫాబాద్ పీజీ కళాశాలలో మొక్కను నాటుతున్న గ్రేటర్ మేయర్ విజయలక్ష్మి



స్థానిక మహిళలతో మాట్లాడుతున్న కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్

ఖైరతాబాద్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛదనం-పచ్చదనం ముగింపులో భాగంగా శుక్రవారం ఖైరతాబాద్ చౌరస్తాలో మొక్కలు నాటడమే కాక అవసరమైన వారికి వాటిని పంపిణీ చేశారు. సర్కిల్ 17 ఆధ్వర్యంలో విశ్వేశ్వరయ్య కూడలిలో కార్పొరేటర్ విజయారెడ్డి, ఉప కమిషనర్ జగన్, వైద్యాధికారి ప్రావీణ్య తదితరులు స్వచ్ఛదనం.. పచ్చదనం ఆవశ్యకతను వివరించారు.



సనత్‌నగర్ డివిజన్‌లోఅవగాహన కల్పిస్తున్న ఏఎంపీ కైలాష్ చండ్ శ్రీవాస్తవ్ తదితరులు



విశ్వేశ్వరయ్య చౌరస్తాలో మొక్కను నాటుతున్న కార్పొరేటర్ విజయారెడ్డి

నేడు రాష్ట్ర పార్టీ కార్యాలయానికి బండి సంజయ్ రాక

హైదరాబాద్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ శనివారం పార్టీ రాష్ట్ర కార్యాలయానికి రానున్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఆయన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు. సాయంత్రం స్థానికంగా వివిధ ప్రైవేటు కార్యక్రమాలకు హాజరవుతారు. ఆదివారం కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని పార్టీవర్గాలు తెలిపాయి.

నాలుగు ప్రత్యేక రైళ్ల పొడిగింపు

సికింద్రాబాద్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని నాలుగు ప్రత్యేక రైళ్లను మరికొద్దిరోజుల పాటు పొడిగిస్తున్నట్టు దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. సికింద్రాబాద్-రామనాథపురం స్పెషల్ (రైల్‌నంబర్: 07695)ను ఈనెల 21వ తేదీ నుంచి సెప్టెంబర్ 25వరకు (ప్రతి బుధవారం) పొడిగిస్తున్నారు. రామనాథపురం-సికింద్రాబాద్ స్పెషల్ (రైల్‌నంబర్: 07696)ను ఈనెల 23వ తేదీ నుంచి సెప్టెంబర్ 27 వరకు (ప్రతి శుక్రవారం), నర్సాపూర్-ఎస్ఎంవీటీ బెంగళూరు (రైల్‌నంబర్: 07153)ను ఈనెల 16 నుంచి సెప్టెంబర్ 27 వరకు (ప్రతి శుక్రవారం), అలాగే ఎస్ఎంవీటీ బెంగళూరు-నర్సాపూర్ (రైల్‌నంబర్: 07154)ను ఈనెల 17 నుంచి సెప్టెంబర్ 28వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు తెలిపారు.

రైల్వేస్టేషన్ల నుంచి శివార్లకు బస్సులు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): రైల్వేస్టేషన్ నుంచి శివారు ప్రాంతాలకు బస్సులు పెంచేదిశగా గ్రేటర్ ఆర్టీసీ చర్యలు తీసుకుంటున్నది. కొత్తగా 83జె/272జీ రూట్‌లో కాచిగూడ రైల్వేస్టేషన్ నుంచి గండిమైసమ్మ వరకు శనివారం నుంచి 5 బస్సులను అందుబాటులోకి తెస్తునట్లు గ్రేటర్ ఆర్టీసీ జోన్ ఈడీ వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాచిగూడ రైల్వేస్టేషన్ నుంచి అబ్దుల్లాపూర్‌మెట్‌కు ఆర్టీసీ బస్సులను అందుబాటులోకి తెచ్చింది. రైల్వేస్టేషన్లలో దిగిన ప్రయాణికులు, విద్యార్థులు, ఉద్యోగులు ఆర్టీసీ బస్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు.

ఇనార్బిట్‌లో 'మిడ్‌నైట్ షాపింగ్ ఫెస్టివల్'

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ప్రభుత్వం రాత్రి 1 గంట వరకూ దుకాణాలు తెరుచుకునే అవకాశం కల్పించిన తరువాత అర్ధరాత్రి షాపింగ్, వినోద అనుభవాలను వినూత్నంగా అందించడానికేనంటూ సైబరాబాద్‌లోని ఇనార్బిట్ మాల్ మిడ్ నైట్ షాపింగ్ ఫెస్టివల్ నిర్వహిస్తోంది. మూడు రోజుల పాటు జరిగే ఈ ఫెస్టివల్ శుక్రవారం ప్రారంభమైంది. షాపింగ్‌తో పాటుగా వినోదం షాపర్లకు అందించే ప్రయత్నం చేస్తూ ఆగస్టు 9న స్టాండప్ కమెడియన్ రోహిత్ స్వైన్ ప్రదర్శన ఏర్పాటు చేస్తే, ఆగస్టు 10న రాక్ బ్యాండ్ పనాహ్ సంగీత ప్రదర్శన ఉంటుందని, ఆగస్టు 11న సితార్ విద్వాంసుడు స్వయంసిద్ధ ప్రియదర్శి, ఓ డీజేల ఫ్యూజన్ మ్యూజిక్ ప్రదర్శన ఉంటుందని తెలిపారు.

దేవుని విగ్రహాలు, పోస్టర్లు, పూజ సామగ్రి బయట పడవేయవద్దు

● నగరంలోని తొమ్మిది ఆలయాల్లో సేకరణ

పంజాగుట్ట, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): దేవుడి పాత విగ్రహాలు, పాత, చిరిగిపోయిన పుస్తకాలు, పూజా సామగ్రి, దేవుని చిత్రపటాలను ఎక్కడ పడితే అక్కడ పడేయవద్దని ఆర్య వైశ్య కమ్యూనిటీ ఇంటర్నేషనల్ ట్రస్ట్ కార్యదర్శి తులసీ సరాఫ్ తెలిపారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కోర్ కమిటీ సభ్యులు కిరణ్, పి.స్వాతిలతో కలిసి ఆమె వివరాలు వెల్లడించారు. తాము వాటిని సేకరించి వివిధ పద్ధతుల్లో రీసైకిల్ చేసి తిరిగి వినియోగంలోకి తెస్తామని తెలిపారు. ఇందుకోసం నగరం, శివారు ప్రాంతాల్లోని తొమ్మిది ఆలయాల వద్ద వాటి సేకరణ కార్యక్రమాన్ని ఈనెల 11న ప్రారంభించనున్నట్టు వారు తెలిపారు. ఉప్పల్, కొత్తపేట, అంబర్‌పేట వెంకట్ రెడ్డినగర్‌లలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయం, కొత్తపేట గాయత్రీపురంలోని గణపతి దేవాలయం, ఉప్పల్ బీరప్పగడ్డలోని మహంకాళి ఆలయం, మలక్‌పేట దయానంద్‌నగర్‌లోని శ్రీ రామాలయం, మెట్టుగూడ అలుగడ్డబావిలోని హనుమాన్ ఆలయం, సాయిబాబా ఆలయం, చింతల్ ప్రసూననగర్‌లోని కోదండ రామాలయం, సనత్‌నగర్ శివాజీనగర్‌లోని సెవన్ టెంపుల్స్ వద్ద వీటిని సేకరించనున్నట్టు వారు వివరించారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

పంజాగుట్ట, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ మరమ్మతుల కారణంగా బంజారాహిల్స్ ఏడీఈ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ శ్రీనివాస్ తెలిపారు. ఉదయం 10.30 నుంచి ఉదయం 11 గంటల వరకు 11కేవీ సినీ మ్యాక్స్, శిల్పారామం ఫీడర్ల పరిధిలో ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, 11 కేవీ హనుమాన్ టెంపుల్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 నుంచి ఉదయం 11.30 గంటల వరకు, 11 కేవీ అపోలో ఆస్పత్రి, యూకో బ్యాంక్ ఫీడర్ పరిధిలో ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, ఎల్లారెడ్డిగూడ, ఎమ్మెల్యే కాలనీ, నాందారి, ఒబ్రీస్ ఫీడర్ల పరిధిలో మధ్యాహ్నం 12 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, ఏసీబీ, కలెక్టర్ బంగ్లా ఫీడర్ల పరిధిలో మధ్యాహ్నం 12.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, 11 కేవీ గోల్డెన్ టెంపుల్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 1 నుంచి 1.30 గంటల వరకు, 11 కేవీ జూబ్లీహిల్స్ రోడ్ నంబర్ 86, ఐటీఏ ఫీడర్ల పరిధిలో మధ్యాహ్నం 1.30 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, మెరీడియన్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4 గంటల వరకు, 11 కేవీ కేబీఆర్ పార్కు ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో కరెంట్ సరఫరా ఉండదని తెలిపారు.

సైఫాబాద్ ఏడీఈ పరిధిలో....

మరమ్మతుల కారణంగా సైఫాబాద్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏడీఈ ప్రేమానంద్ పాయ్ తెలిపారు. ఉదయం 10.30 నుంచి ఉదయం 11 గంటల వరకు 11కేవీ మారుతీనగర్ ఫీడర్ పరిధిలో, ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు 11కేవీ ఖైరతాబాద్ మీరా థియేటర్ ఫీడర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో కరెంట్ సరఫరా ఉండదని తెలిపారు.



అఖిలభారత విశ్వవిద్యాలయాల ఉద్యోగుల సమాఖ్య సదస్సులో ఏఐయూఈసీ అసిస్టెంట్ ట్రెజరర్ మహేశ్వర్ గౌడ్ తదితరులు

విద్యాలయాల అభివృద్ధికి నిధులు కేటాయించాలి

● ఏఐయూఈసీ అసిస్టెంట్ ట్రెజరర్ మహేశ్వర్ గౌడ్

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో ఉద్యోగుల సంఖ్య పెంచాలని, విద్యాలయాల అభివృద్ధికి భారీగా నిధులు కేటాయించాలని ఏఐయూఈసీ అసిస్టెంట్ ట్రెజరర్ మహేశ్వర్ గౌడ్ అన్నారు. మధ్యప్రదేశ్‌లో అవదేశ్ ప్రతాప్‌సింగ్ యూనివర్సిటీలో రెండు రోజుల పాటు నిర్వహించిన (ఏఐయూఈసీ) అఖిల భారత విశ్వవిద్యాలయాల ఉద్యోగుల సమాఖ్య సెమినార్‌లో శుక్రవారం మహేశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయిస్తున్న నిధులు, నియామకాలు, యూజీసీని నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ చర్యలు, విశ్వవిద్యాలయాల పరిరక్షణలో విశ్వ విద్యాలయాల ఉద్యోగుల పాత్ర అనే అంశాలపై చర్చ జరిగిందన్నారు. యూనివర్సిటీల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై పలు యూనివర్సిటీల ప్రతినిధులు పలు సలహాలు, సూచనలు చేశారని తెలిపారు.

జీవో 33ను రద్దు చేసి, పాత పద్ధతిని కొనసాగించాలి

● చింతకాయల ఝాన్సీ

పంజాగుట్ట, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో ఈ సంవత్సరం మెడికల్ అడ్మిషన్లలో స్థానికతను నిర్ధారిస్తూ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఇచ్చిన జీవో 33 మెడికల్ విద్యార్థుల భవిష్యత్‌కు శాపంగా మారనుందని ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ అన్నారు. స్వరాష్ట్రంలోని విద్యార్థులే స్థానికేతరులుగా మారే దుస్థితి ఏర్పడుతుందని శుక్రవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. గతంలో 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఏడు సంవత్సరాలలో నాలుగు సంవత్సరాలు ఇక్కడ చదివితే స్థానికులుగా పరిగణించేవారని, ప్రస్తుతం ప్రభుత్వం ఆ ప్రక్రియను పక్కన పెట్టి నీట్ పరీక్ష రాయడానికి ముందు నాలుగు సంవత్సరాలు ఈ ప్రాంతంలో చదివితేనే స్థానికతగా పరిగణిస్తామని జీవో 33లో పేర్కొనడం జరిగిందన్నారు. ఈ విధానం ద్వారా స్థానికులే స్థానికేతరులుగా మారి విద్యార్థులు నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జీవోను రద్దు చేసి గత ప్రక్రియనే కొనసాగించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడుతామని ఆమె హెచ్చరించారు.



అభివాదం చేస్తున్న వివిధ సంఘాల నాయకులు

కామారెడ్డి డిక్లరేషన్‌ను అమలు చేయాలి

● రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

పంజాగుట్ట, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మేకపోతుల నరేందర్ గౌడ్ అధ్యక్షతన శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో కామారెడ్డి డిక్లరేషన్, స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధన కోసం బీసీలందరం యుద్ధానికి సిద్ధం అవుదాం రండి అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఇందులో మేధావులు, వివిధ సంఘాలు, పార్టీల నాయకులు పాల్గొని మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి బీసీలను మోసం చేయాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జనాభా ప్రాతిపదికన విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో తమ వాటా తమకు దక్కాలని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ పూర్తి స్థాయిలో అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం బీసీ మేధావులు, ఉద్యమకారులతో సమావేశం ఏర్పాటు చేసి సలహాలు, సూచనలు తీసుకోవాలని వారు ప్రభుత్వానికి సూచించారు.

గ్రేటర్‌లో 345 డెంగీ కేసులు నమోదు

హైదరాబాద్‌సిటీ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ వ్యాప్తంగా 345 డెంగీ కేసులు, ఒక మలేరియా కేసు నమోదయ్యాయి. ఈ మేరకు జిల్లా వైద్యారోగ్య, జీహెచ్ఎంసీ సంయుక్త పరిశీలన చేపట్టారు. 108 వార్డుల్లో 465 ప్రాంతాలను అధికారులు హాట్ స్పాట్‌లుగా గుర్తించారు. ఆగస్టు 15 వరకు వైద్యఆరోగ్య శిబిరాలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఇప్పటి వరకు 175 వైద్యశిబిరాలు నిర్వహించగా.. 191 హాట్ స్పాట్‌లలో యాంటీలార్వా ఆపరేషన్స్, పైరథ్రిన్ రసాయనాలు పిచికారి చేశారు. చెరువులు, మూసీ తీరంలోని 24 ప్రాంతాల్లో యాంటీ లార్వా ఆపరేషన్స్ చేపట్టారు. డెంగీపాజిటివ్ కేసు నమోదైన ఇళ్ల చుట్టూ మొత్తం 6,151 ఇళ్లలో స్ప్రే చేశారు. 13,721 ఇళ్లలో 118 పాఠశాలలు, 12 కళాశాలలో ఇండోర్ రెసిడ్యువల్ స్ప్రే చేశారు. 62 లోకేషన్లలో 365 ఆయిల్ బాల్స్ విడుదల చేయగా, 148 ఖాళీ స్థలాల్లో గంబుజియా చేపలు విడుదల చేశారు.



వ్రత పీఠంపై లింగాకారంలో ప్రతిష్ఠించిన 365 లింగాలు

శ్రీపార్థివ మహాలింగార్చన 50వ వార్షికోత్సవాలు ప్రారంభం

మారేడుపల్లి, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): మారేడుపల్లి నెహ్రూనగర్ కాలనీలోని కాశీపురివాసులు శ్రీనిర్మల రామనాథశర్మ ఆధ్వర్యంలో శుక్రవారం 9న శ్రీపార్థివ మహాలింగార్చన పూజలు ఘనంగా ప్రారంభమయ్యాయి. శ్రీపార్థివ మహాలింగార్చన 50వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని వేడుకలు వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈనెల 9న ప్రారంభమైన శ్రీపార్థివ మహాలింగార్చన పూజలు సెప్టెంబర్ 15వ తేదీన సమాప్తి ఉత్సవాలు జరుగుతాయి. 37 రోజుల పాటు శ్రీపార్థివ మహాలింగార్చన పూజలు భక్తుల నడుమ నిర్వహిస్తారు. వందలాది మంది భక్తులు విచ్చేసి మహాలింగార్చన పూజా కార్యక్రమాల్లో పాల్గొంటారు. ప్రతి రోజు పుట్టమట్టితో 365లింగాలు తయారుచేసి వ్రతం పీటపై లింగాకారంలో ప్రతిష్ఠ చేస్తారు. ఏరోజుకు ఆరోజు పుట్టమట్టితో తయారుచేసిన మొత్తం లింగాలకు పూజలు నిర్వహించి 13,505 లింగాలను సమాప్తి అనంతరం వీటిని సెప్టెంబర్ 18వ తేదీన ధర్మపురి క్షేత్రంలోని గోదావరి నదిలో నిమజ్జనం చేయనున్నట్లు కాశీపురి వాసులు నిర్మల రామనాథశర్మ తెలిపారు.



స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డీసీ సమ్మయ్య, టౌన్ ప్లానింగ్ అధికారి క్రిస్టోఫర్, తదితరులు.

పచ్చదనంతోనే పర్యావరణ రక్షణ

పద్మారావునగర్, ఆగస్ట 9 (ఆంధ్రజ్యోతి): మొక్కలను విరివిగా నాటడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ద్వారానే పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని జీహెచ్ఎంసీ బేగంపేట్ సర్కిల్ డీసీ సమ్మయ్య తెలియజేశారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పద్మారావునగర్‌లోని సర్దార్‌పటేల్ కళాశాలలో జరిగిన కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ...పరిసరాల పరిశుభ్రతను పాటిస్తూ, మొక్కలను పెంచడం ద్వారా స్వచ్ఛమైన వాయువును, ఆరోగ్యాన్ని పొందవచ్చని అన్నారు. కార్యక్రమంలో భాగంగా మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ కిరణ్, చీఫ్ ఎంటమాలజిస్ట్ డాక్టర్ రాంబాబు, కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.హేమలత, వైస్ ప్రిన్సిపాల్ డా.అమరనాథశర్మ, బాబు, రాజేశ్వరరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దుర్గమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన

పద్మారావునగర్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): బన్సీలాల్‌పేట్ డివిజన్ పరిధిలోని న్యూబోయగూడలో శుక్రవారం కనకదుర్గమ్మ నూతన విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాన్ని వేదపండితుల మంత్రోచ్చారణలు, ప్రత్యేక పూజలు, హోమాల నడుమ, వాయుపుత్ర యువసేన అసోసియేషన్ ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, సనత్‌నగర్ శాసనసభ్యులు తలసాని శ్రీనివాస్ యాదవ్ హాజరై, ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఆయన తన సొంత నిధులతో కనకదుర్గ అమ్మవారి విగ్రహప్రతిష్ఠ గావించారు. అంతకు ముందు ఆయనకు పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ కుర్మ హేమలత, లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షులు గుర్రం పవన్‌కుమార్ గౌడ్, కృష్ణ, వెంకటేశన్‌రాజు, ప్రేమ్‌కుమార్, లంక రాజు, లంబు శ్రీను, అమృత, లక్ష్మి పాల్గొన్నారు.



కార్యక్రమానికి హాజరైన అథిదులు.

జలసంబంధ అంశాలపై ఏకాభిప్రాయ సాధనేలక్ష్యం

పద్మారావునగర్, అగస్టు 9 (ఆంధ్రజ్యోతి): జల వనరుల సమీకృత విధానంలో ఉపయోగించుకొనే, సంరక్షించే జల సంబంధ అవగాహనను పెంచే ప్రయత్నాలలో భాగంగా భారత ప్రభుత్వ జలశక్తి మంత్రిత్వ శాఖకు చెందిన జల వనరులు, నదీ వికాసం గంగ శుద్ధి విభాగం ఎనిమిదో ఇండియా వాటర్ వీక్ 2024 (ఐడబ్ల్యుడబ్లు) కార్యక్రమాన్ని దేశ రాజధాని ఢిల్లీలో సెప్టెంబర్ 17 నుంచి 20 వరకు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా ఓ కార్యక్రమాన్ని శుక్రవారం కవాడిగూడలోని సీజీవో టవర్స్ కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు ఛైర్మన్ ముకేశ్‌కుమార్ సిన్హా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...త్వరలో న్యూఢిల్లీలో జరగనున్న ఎనిమిదవ ఇండియా వాటర్ వీక్ 2024 అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్వహిస్తారని తెలిపారు. విధాన రూపకర్తలు, వాటర్ మేనేజర్లు, సమాజంలో వివిధ వర్గాలకు చెందిన వృత్తి నిపుణులు, జలరంగంలో పనిచేస్తున్న సంబంధిత వర్గాల వారందరిని ఒకే వేదికపైకి తేవడమే ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. నేషనల్ వాటర్ డెవలప్‌మెంట్ అథారిటి డైరెక్టర్ జనరల్ గోపాల్‌సింగ్ మాట్లాడుతూ...నీటికి సంబంధించిన అన్ని అంశాలను దేశీయ, అంతర్జాతీయ స్థాయి వేదిక మీద విస్తృతంగా చర్చించి, ప్రభుత్వాలతో ఏకాభిప్రాయాన్ని సాధించడం ద్వారా తగిన పరిష్కారాలను కనుగొనడమే కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని తెలియజేశారు. న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్‌లో జరిగే ఈ కార్యక్రమంలో భారత్‌తో పాటుగా విదేశీయులతో సహా దాదాపు 3 వేల మంది వృత్తినిపుణులు హాజరవుతారని తెలియజేశారు. ఎన్‌డబ్ల్యూడీఏ(ఎస్)సీఈ పి.దేవేందర్ రావు, క్రిష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు ఛైర్మన్ అతుల్ జైన్‌లు హాజరయ్యారు.

ప్రేమించినట్లు నటించి యువతిపై అత్యాచారం చేసిన వ్యక్తి అరెస్టు

బోయినపల్లి..ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ప్రేమించినట్లు నటించి, పెళ్లి చేసుకుంటానని చెప్పి యువతిని గదికి పిలిచి అత్యాచారం చేసి తప్పించుకు తిరుగుతున్న ఓ యువకుడిని బోయిన్‌పల్లి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ లక్ష్మీనారాయణరెడ్డి, ఎస్సై శివశంకర్ తెలిపిన వివరాల ప్రకారం వనపర్తి జిల్లాకు చెందిన ఓ యువతి(24) గత ఐదు సంవత్సరాలుగా బోయినపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఓ ఆస్పత్రిలో ల్యాబ్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నది. అదే ఆస్పత్రిలో వనపర్తి జిల్లా పెంట్లవెల్లి మండలం జెట్రోలు గ్రామానికి చెందిన పింజరి ఖాదర్ పాషా(22) పనిచేస్తున్నాడు. ఆస్పత్రిలో పనిచేస్తున్న యువతీ యువకులకు, ఆసుపత్రికి యాజమాన్యం వేర్వేరుగా వసతిని కల్పించింది. ఈ క్రమంలోనే యువతితో పరిచయం పెంచుకున్న నిందితుడు ఆమెను ప్రేమిస్తున్నానని చెప్పి, పెళ్లి చేసుకుంటానని నమ్మించాడు. గత నెలలో ఆమెను తన గదికి పిలిచి అత్యాచారం చేశాడు. అయితే తనను పెళ్లి చేసుకోవాలని బాధితురాలు అడగడంతో నిందితుడు ఆమెను కులం పేరుతో దూషించి తప్పించుకు తిరుగుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న ఆస్పత్రి యాజమాన్యం నిందితుడిని పనినుంచి తీసేసింది. దీంతో బాధితురాలు ఈ విషయమై వనపర్తి జిల్లాలోని పీపనగండ్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, వారు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి కేసును బోయినపల్లి పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేశారు. కేసు నమోదు చేసుకున్న బోయిన్‌పల్లి పోలీసులు నిందితుడు పింజరి ఖాదర్‌బాషాను శుక్రవారం అరెస్టు చేసి రిమాండుకు తరలించారు.



మారేడుపల్లి న్యూక్లబ్ ఆవరణలోని రేణుకా ఎల్లమ్మ ఆలయంలో క్యూ లైన్‌లో భక్తులు



కంటోన్మెంట్ పరిధిలోని నాగదేవత ఆలయంలోని పాముపుట్టలో పాలు పోస్తున్న భక్తులు



బంగారుమైసమ్మ ఆలయంలో నాగులపంచమి వేడుకల్లో పాల్గొన్న మహిళలు

భక్తిశ్రద్ధలతో నాగులపంచమి

- భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు





సికింద్రాబాద్ క్లాక్ టవర్ వద్ద నాగదేవత దేవాలయంలో పాలతో పూజలు చేయడానికి బారులుతీరిన మహిళలు



బోయిన్‌పల్లి బాపూజీనగర్‌లో నల్లపోచమ్మ ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

మారేడుపల్లి, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): మారేడుపల్లి న్యూక్లబ్ ఆవరణలోని ప్రసిద్ధిగాంచిన శ్రీరేణుక ఎల్లమ్మ సన్నిధిలో నాగపంచమి వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఉదయం నుంచి వేలాదిగా భక్తులు తరలిరావడంతో రేణుక ఎల్లమ్మ సన్నిధి పరిసరప్రాంతం భక్తులతో కిక్కిరిసిపోయింది. వందలాది మంది భక్తులు క్యూలైన్ కట్టి అమ్మవారిని దర్శించుకుని, సన్నిధిలో ఉన్న పాముల పట్టకు పసుపు, కుంకుమ, పూలతో అలంకరించి భక్తితో దర్శించుకున్నారు. పాలు, పండ్లు, పువ్వులు, జొన్న పేలాలు, పంచామృతం, వడపప్పు, పాయసం వంటి నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దోష నివారణ కోసం నాగులపంచమి పర్వదినం రోజున పుట్టకు పూజలు చేస్తే కోరిన కోరికలు నెరవేరుతాయని భక్తుల ప్రగాఢ నమ్మకం. అనంతరం మారేడుపల్లి న్యూక్లబ్ అధ్యక్షుడు నోముల ప్రకాష్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమాలు నిర్వహించారు.

తిరుమలగిరిలో..

తిరుమలగిరి : మొదటి శ్రావణ శుక్రవారం సందర్భంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలోని తిరుమలగిరి నాగదేవత ఆలయానికి భక్తజనం పోటెత్తారు. పాము పుట్టలో పాలు పోసేందుకు ఉదయాన్నే భారీగా క్యూలైన్లలో వేచి ఉండి పుట్టలో పాలుపోసి పూజలు చేశారు.

బౌద్ధనగర్‌లో..

బౌద్ధనగర్ : సీతాఫల్‌మండి, బౌద్ధనగర్ డివిజన్లో నాగులపంచమి వేడుకలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. నామాలగుండు రేణుకాఎల్లమ్మ దేవాలయం, మేడిబావి ముత్యాలమ్మ, పోచమ్మ ఆలయం, మధురానగర్‌కాలనీ బంగారుమైసమ్మ ఆలయం, బౌద్ధనగర్ కనకదుర్గ ఆలయం, చిలకలగూడ కట్టమైసమ్మ, పోచమ్మ ఆలయంలో జరిగిన వేడుకల్లో భక్తులు, మహిళలు అధికసంఖ్యలో పాల్గొని నాగదేవతలకు ప్రత్యేక పూజలను చేశారు. ఈ వేడుకల్లో ఆలయ ఛైర్మన్లు గుర్రం పవన్‌కుమార్‌గౌడ్, పరికిబండ కళాప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.



భక్తులతో కిటకిటలాడుతున్న ఉజ్జయినీ మహాకాళి ఆలయం

కిటకిటలాడిన ఉజ్జయినీ మహాకాళి ఆలయం

సికింద్రాబాద్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): శ్రావణ మాసం తొలి శుక్రవారం కావడంతో సికింద్రాబాద్ ఉజ్జయినీ మహాకాళి ఆలయం కిటకిటలాడింది. సికింద్రాబాద్‌తోపాటు ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. అమ్మవారిని దర్శించుకుని, పూజలు జరిపారు. ప్రతి ఏడాది మాదిరిగా ఈ సంవత్సరం కూడా ఆనవాయితీగా మాజీ కార్పొరేటర్ అత్తెల్లి అరుణశ్రీనివాస్‌గౌడ్ కుటుంబ సభ్యులు పసుపు, కుంకుమార్చన ఘనంగా నిర్వహించారు. వేద పండితులతో కలిసి నిర్వహించిన పసుపు కుంకుమార్చన కార్యక్రమంలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

కట్టమైసమ్మ, నల్లపోచమ్మ ఆలయ హుండీ లెక్కింపు

బౌద్ధనగర్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి) : చిలకలగూడలోని కట్టమైసమ్మ, నల్లపోచమ్మ ఆలయ హుండీ లెక్కింపును శుక్రవారం ఆలయంలో దేవాదాయశాఖాధికారులు, భక్తుల సమక్షంలో లెక్కించారు. ఆలయ హుండీ 3,65,610రూపాయలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ సామల హేమ, ఆలయ కార్యనిర్వహణాకారి మహేందర్‌గౌడ్, ఆలయ ఛైర్మన్ గుంటికృష్ణ, ధర్మకర్తలమండలి సభ్యులు జంగిలి దేవేందర్‌యాదవ్, శ్రీనివాస్‌ముదిరాజ్, జగన్ రెడ్డి, ఎం.అమృత్, జానకీ తదితరులు పాల్గొన్నారు.



హుండీ లెక్కింపులో పాల్గొన్న ధర్మకర్తమండలి సభ్యులు, అధికారులు



గిరిజనపులి కొమురంభీం చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ లాలూనాయక్‌తో సిబ్బంది

ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో .. ఘనంగా ప్రపంచ ఆదివాసుల దినోత్సవం

బోయిన్‌పల్లి, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి) : ప్రపంచ వ్యాప్తంగా గిరిజన జనాభా హక్కులను ప్రోత్సహించడానికి, రక్షించడానికి ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ఆదివాసీ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు బోయిన్‌పల్లి బాపూజీనగర్‌లోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ బానోతు లాలూనాయక్ పేర్కొన్నారు. ప్రపంచ ఆదివాసుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం బోయిన్‌పల్లి బాపూజీనగర్‌లోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ బానోతు లాలూనాయక్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఆదివాసీల ఆదర్శ నాయకుడు పులి కొమరంభీం చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించి ఆదివాసుల దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బానోతు లాలూనాయక్ ఆదివాసుల హక్కులు, గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, పరిరక్షణ గిరిజన చట్టాలు, హక్కులపై గిరిజన విద్యార్థులకు వివరించారు. గిరిజన పిల్లలు చదువులో రాణించి నిరక్షరాస్యతను తగ్గించాలన్నారు. ఆదివాసులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలను అమలు చేస్తున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకుంటూ ఆదివాసులు అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎల్లమ్మ, ప్రవీణ, సరిత, మౌనిక, రేబికా, అపర్ణాదేవి, గీతాదేవి, సుదర్శన్, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నాలుగు ప్రత్యేక రైళ్ల పొడిగింపు

సికింద్రాబాద్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): ప్రయాణీకుల రద్దీని దృష్టిలో ఉంచుకుని నాలుగు ప్రత్యేక రైళ్లను మరికొద్దిరోజుల పాటు పొడిగిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. సికింద్రాబాద్-రామనాథపురం స్పెషల్ (రైల్ నంబర్: 07695)ను ఈనెల 21వ తేదీ నుంచి సెప్టెంబర్ 25వరకు (ప్రతి బుధవారం) పొడిగిస్తున్నారు. రామనాథపురం-సికింద్రాబాద్ స్పెషల్ (రైల్‌నంబర్: 07696)ను ఈనెల 23వ తేదీ నుంచి సెప్టెంబర్ 27 వరకు (ప్రతి శుక్రవారం), నర్సాపూర్-ఎస్ఎంవీటీ బెంగళూరు (రైల్‌నంబర్: 07153)ను ఈనెల 16 నుంచి సెప్టెంబర్ 27 వరకు (ప్రతి శుక్రవారం), అలాగే ఎస్ఎంవీటీ బెంగళూరు-నర్సాపూర్ (రైల్‌నంబర్: 07154)ను ఈనెల 17 నుంచి సెప్టెంబర్ 28వ తేదీ వరకు పొడిగిస్తున్నట్లు తెలిపారు.

రైల్వేస్టేషన్ల నుంచి శివార్లకు బస్సులు

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి) : రైల్వేస్టేషన్ నుంచి శివారు ప్రాంతాలకు బస్సులు పెంచేదిశగా గ్రేటర్ ఆర్టీసీ చర్యలు తీసుకుంటున్నది. కొత్తగా 83జె/272జీ రూట్‌లో కాచిగూడ రైల్వేస్టేషన్ నుంచి గండిమైసమ్మ వరకు శనివారం నుంచి 5 బస్సులను అందుబాటులోకి తెస్తునట్లు గ్రేటర్ ఆర్టీసీ జోన్ ఈడీ వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాచిగూడ రైల్వేస్టేషన్ నుంచి అబ్దుల్లాపూర్‌మెట్‌కు ఆర్టీసీ బస్సులను అందుబాటులోకి తెచ్చింది. రైల్వేస్టేషన్లలో దిగిన ప్రయాణికులు, విద్యార్థులు, ఉద్యోగులు ఆర్టీసీ బస్ సేవలు సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరుతున్నారు.

గ్రేటర్‌లో 345 డెంగీ కేసులు నమోదు

హైదరాబాద్‌సిటీ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ వ్యాప్తంగా 345 డెంగీ కేసులు, ఒక మలేరియా కేసు నమోదయ్యాయి. ఈమేరకు జిల్లా వైద్యారోగ్య, జీహెచ్ఎంసీ సంయుక్త పరిశీలన చేపట్టారు. 108 వార్డుల్లో 465 ప్రాంతాలను అధికారులు హాట్ స్పాట్‌లుగా గుర్తించారు. ఆగస్టు 15 వరకు వైద్యఆరోగ్య శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు 175 వైద్యశిబిరాలు నిర్వహించగా.. 191 హాట్ స్పాట్‌లలో యాంటీలార్వా ఆపరేషన్స్, పైరథ్రిన్ రసాయనాలు పిచికారి చేశారు. చెరువులు, మూసీ తీరంలోని 24 ప్రాంతాల్లో యాంటీ లార్వా ఆపరేషన్స్ చేపట్టారు. డెంగీపాజిటివ్ కేసు నమోదైన ఇళ్ల చుట్టూ మొత్తం 6,151 ఇళ్లలో స్ప్రే చేశారు. 13,721 ఇళ్లలో 118 పాఠశాలలు, 12 కళాశాలలో ఇండోర్ రెసిడ్యువల్ స్ప్రే చేశారు. 62 లొకేషన్లలో 365 ఆయిల్ బాల్స్ విడుదల చేయగా, 148 ఖాళీ స్థలాల్లో గంబుజియా చేపలు విడుదల చేశారు.

డ్రగ్ డిస్కవరీ డెలివరీ డయాగ్నస్టిక్స్ సదస్సు ఓ మైలురాయి

నైపర్ బీవోడి డా. సత్యనారాయణ చావా

బాలానగర్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): బాలానగర్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (నైపర్)లో ఏర్పాటు చేసిన డ్రగ్ డిస్కవరీ డెలివరీ డయాగ్నస్టిక్స్ 2024 (ఐసీడి4-2024) కాన్ఫరెన్స్ ఫార్మా రంగంలో మైలురాయిగా నిలిచిపోతుందని నైపర్ హైదరాబాద్ బోర్డ్ ఆఫ్ గవర్నర్ డా.సత్యనారాయణ చావా అన్నారు. నైపర్ హైదరాబాద్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స్, మినిస్ట్రీ ఆఫ్ కెమికల్స్ అండ్ ఫర్టిలైజర్స్ సంయుక్త ఆధ్వర్యంలో నైపర్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన బల్క్ డ్రగ్స్ మేనుఫ్యాక్చర్స్ అసోసియేషన్ (బీడీఎంఏఐ) జాతీయ అధ్యక్షుడు ఆర్.కే.అగర్వాల్, నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ యానిమల్ బయోటెక్నాలజీ ఎన్ఐఏబీ డైరెక్టర్ జి.తరుశర్మ, నైపర్ డైరెక్టర్ ప్రొ. శైలేంద్రసరాఫ్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కాన్ఫరెన్స్‌ను ప్రారంభించారు.

అనంతరం సత్యనారాయణ మాట్లాడుతూ ఔషధ ఆవిష్కరణ ప్రక్రియ, వైద్య పరికరాలతో డ్రగ్ డెలివరీ పాత్ర గురించి చర్చించడానికి పరిశోధకులు, శాస్త్రవేత్తలు, పరిశ్రమల నిర్వాహకులు ఒకే వేదికపైకి రావడం ఫార్మా రంగానికి ఎంతో మేలు చేస్తుందన్నారు. ఎన్ఐఏబీ డైరెక్టర్ తరుశర్మ మాట్లాడుతూ ఫార్మా క్యాపిటల్ ఆఫ్ ఇండియాలో నైపర్ వ్యూహాత్మక స్థానాన్ని సభకు వివరించారు. నైపర్, ఎన్ఐఏబీ మధ్య జంతు నమూనాలతో సహకార పరిశోధనల సంభావ్యతను తెలియజేశారు. అనంతరం నైపర్ డైరెక్టర్ శైలేంద్ర సరాఫ్ నైపర్ సాధించిన విజయాలను సభకు వివరించారు. శనివారం రెండో రోజుతో సదస్సు ముగుస్తుందని చెప్పారు.



జ్యోతిప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభిస్తున్న డా. సత్యనారాయణ చావా

అనంతరం దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 200 మంది విద్యార్థులు, అధ్యాపకులు తమ తాజా పరిశోధనలపై మౌఖిక, పోస్టర్ ప్రదర్శనలను డా.సత్యనారాయణ చావ తదితరులు తిలకించి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డీన్ ప్రొ.నందూరి శ్రీనివాస్, రిజిస్ట్రార్ డా.అమిత్ అస్థాన, సదస్సు ఆర్గనైజింగ్ సెక్రటరీలు డా.పంకజ్‌కుమార్ సింగ్, డా.నీలేష్‌కుమార్ మెహ్రా పాల్గొన్నారు.



నిమ్స్‌లో సేవల గురించి అడిగి తెలుసుకుంటున్న తమిళనాడు హెల్త్ సెక్రటరీ సుప్రియ సాహు

నిమ్స్‌ను సందర్శించిన తమిళనాడు హెల్త్ సెక్రటరీ

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): నిమ్స్‌ను తమిళనాడు హెల్త్ సెక్రటరీ సుప్రియ సాహు శుక్రవారం సందర్శించారు. ఆస్పత్రిలోని పలు విభాగాలను సందర్శించి ఇక్కడ అందుతున్న సేవలను డైరెక్టర్ నగరి బీరప్పను అడిగి తెలుసుకున్నారు. డయాలసిస్ విభాగంలో టెలి డయాలసిస్ విధానం ద్వారా దూర ప్రాంత గ్రామీణ కిడ్నీ రోగులకు డాక్టర్ల పర్యవేక్షణలో అందుతున్న సేవల గురించి డాక్టర్ గంగాధర్ వివరించారు. తరువాత వెల్‌నెస్ సెంటర్‌లో సివిల్ సర్వంట్స్‌కు అందిస్తున్న సేవల గురించి బీరప్ప తెలిపారు. తర్వాత తదుపరి డీఎస్ఏ ల్యాబ్‌ను సందర్శించి అన్ని వర్గాల వారికీ అందుతున్న సేవలకు సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ నుంచి ఆర్.వి. కర్ణన్, ప్రొఫెసర్ రామ్మూర్తి, ప్రొఫెసర్ స్వర్ణలత, సీనియర్ వైద్యులు పాల్గొన్నారు.



ఆలయ కమిటీ సభ్యులతో గోషామహల్ శాసన సభ్యుడు రాజాసింగ్

ఘనంగా శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం ప్రారంభం

పద్మారావునగర్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): బన్సీలాల్‌పేట్ డివిజన్ పరిధి న్యూబోయగూడలో శుక్రవారం శ్రీ సీతా రామచంద్రస్వామి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణలతో ప్రత్యేక హోమం నిర్వహించి, దేవతా మూర్తుల విగ్రహాలను పురవీధులలో ఊరేగించిన అనంతరం హనుమాన్, లక్ష్మణ సమేత శ్రీసీతారామచంద్రస్వామి విగ్రహాలకు ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా గోషామహల్ శాసన సభ్యుడు టి.రాజాసింగ్, కార్పొరేటర్లు కుర్మ హేమలత, కొంతెం దీపిక, బీఆర్ఎస్ నాయకులు గుర్రం పవన్ కుమార్ గౌడ్‌లు హాజరయ్యారు. కే.ఎం.కృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు సౌరవ్ జస్వాల్, అశోక్‌కుమార్, హేమలత, మురళీమోహన్, గణపతిరావు,క్రాంతికుమార్,ముఖేశగుప్త,రాఘవేంద్ర,పంకజ్‌ల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.



మెడికల్‌క్యాంపులో కార్పొరేటర్ సామల హేమ

మెడికల్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

- కార్పొరేటర్ హేమ

బౌద్ధనగర్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): మెడికల్ క్యాంపులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ సామల హేమ అన్నారు. శుక్రవారం సీతాఫల్‌మండి కుట్టివెల్లోడి ఆస్పత్రిలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరంలో కార్పొరేటర్ పాల్గొన్నారు. అనంతరం వైద్యపరీక్షలు చేయించుకున్నవారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. పేదలకు వైద్యసేవలందించటంలో కుట్టివెల్లోడి ఆసుపత్రి ముందుంటదని, ఈ సేవలను నిరంతం ఇలాగే కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ సక్కుబాయి, మెడికల్ ఆఫీసర్ ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.

అలరించిన కూచిపూడి నృత్య ప్రదర్శన

హరిహరకళాభవన్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): సికింద్రాబాద్, హరిహరకళాభవన్‌లో శుక్రవారం సాధనాల భాను ప్రభవి కూచిపూడి నృత్య ప్రదర్శన అలరించింది. అమెరికాలో వుంటూ భారతీయ సంస్కృతి, కళలు మరువకుండా ప్రభవి వినాయక, శివస్తుతి దశావతార శబ్దం, రాధాకృష్ణ అష్టపది, బృందావన నిలయే అంశాలతో నృత్యప్రదర్శన ఆకట్టుకుంది. ప్రభవి న్యూజెర్సీలో టెన్త్‌గ్రేడ్ పాసయి గురువు నీలిమ రాజు వద్ద శిక్షణ తీసుకుని అనేక నృత్య ప్రదర్శనల్లో పాల్గొన్నది.



నృత్య ప్రదర్శనలో భాను ప్రభవి

గ్రామోద్యోగ్ వికాస్ యోజన పథకానికి దరఖాస్తుల స్వీకరణ

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): గ్రామోద్యోగ్ వికాస్ యోజన (జీవీవై) పథకం కింద శిక్షణ, సాధనాల కోసం అర్హత కలిగిన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 సంవత్సరానికి గాను జీవీవై స్కీమ్ కింద అగర్‌బత్తి తయారీ, పేపర్ పేట్ల తయారీ, పేపర్ మార్చిడి, మనీ ఆయిల్ తయారీ, టర్వుడ్, ప్లంబర్, ఎలక్ట్రీషియన్, మొబైల్ రిపేరింగ్, కుట్టు యంత్రాలు, లెదర్/పాదరక్షలు, చేతివృత్తుల వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తునట్లు తెలిపారు. ఆగస్టు 20-2024 వరకు http://www.kvic.gov.in// ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

దేవుని విగ్రహాలు, పోస్టర్లు, పూజ సామగ్రి బయట పడవేయవద్దు

- నగరంలోని తొమ్మిది ఆలయాల్లో సేకరణ

పంజాగుట్ట, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): దేవుడి పాత విగ్రహాలు, పాత, చిరిగిపోయిన పుస్తకాలు, పూజా సామగ్రి, దేవుని చిత్రపటాలను ఎక్కడ పడితే అక్కడ పడేయవద్దని ఆర్య వైశ్య కమ్యూనిటీ ఇంటర్నేషనల్ ట్రస్ట్ కార్యదర్శి తులసీ సరాఫ్ తెలిపారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కోర్ కమిటీ సభ్యులు కిరణ్, పి.స్వాతిలతో కలిసి ఆమె వివరాలు వెల్లడించారు. తాము వాటిని సేకరించి వివిధ పద్ధతుల్లో రీసైకిల్ చేసి తిరిగి వినియోగంలోకి తెస్తామని తెలిపారు. ఇందుకోసం నగరం, శివారు ప్రాంతాల్లోని తొమ్మిది ఆలయాల వద్ద వాటి సేకరణ కార్యక్రమాన్ని ఈనెల 11న ప్రారంభించనున్నట్లు వారు తెలిపారు. ఉప్పల్, కొత్తపేట, అంబర్‌పేట వెంకట్ రెడ్డినగర్‌లలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయం, కొత్తపేట గాయత్రీపురంలోని గణపతి దేవాలయం, ఉప్పల్ బీరప్పగడ్డలోని మహంకాళి ఆలయం, మలక్‌పేట దయానంద్‌నగర్‌లోని శ్రీ రామాలయం, మెట్టుగూడ అలుగడ్డబావిలోని హనుమాన్ ఆలయం, సాయిబాబా ఆలయం, చింతల్ ప్రసూననగర్‌లోని కోదండ రామాలయం, సనత్‌నగర్ శివాజీనగర్‌లోని సెవన్ టెంపుల్స్ వద్ద వీటిని సేకరించనున్నట్లు వారు వివరించారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

- కార్పొరేటర్ కంది శైలజ

బౌద్ధనగర్, ఆగస్టు 9 (ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణ, కాలుష్యనివారణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని బౌద్ధనగర్ డివిజన్ కార్పొరేటర్ కంది శైలజ అన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో శుక్రవారం లలితానగర్ ఎస్‌బీహెచ్ పార్కులో ఆమె అధికారులతో కలిసి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ఆసుపత్రి వైద్యురాలు ఎలిజిబెత్, వార్డు కార్యాలయ ఇన్‌చార్జి ఓమర్, హార్టికల్చర్ అధికారి సురేష్, శానిటేషన్ రాజు, చందు, యూసీడీసీఓ వరుణ తదితరులు పాల్గొన్నారు.